క్లుప్తంగా

అవయవదానంపై ప్రతిజ్ఞ



చారకొండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ ప్రమీలతో పాటు తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, వైద్య, పశువైద్య అధికారులు అవయవదానంపై ప్రతిజ్ఞ చేశారు. జాతీయ ఆరోగ్య సంస్థ ద్వారా అందిన ప్రతిజ్ఞ పత్రంను చదివి వినిపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల ప్రజలకు అవయవదానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

రేపు సర్వసభ్య సమావేశం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఉమామహేశ్వరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు



తాడూరు: మండలంలోని ఆయా పాఠశాలలో సోమవారం ఎస్టీయూ సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పీఆర్‌టీ, ఐఆర్‌ను ప్రకటించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, రామేశ్వర్‌రావు, మల్లయ్య, రాజబాబు, కార్తీక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన



తాడూరు: మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం పూజారి జంగం శంకరయ్య ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో లక్ష పుష్పార్చన చేశారు. కుంకుమార్చన, అభిషేకం, మంగళహారతులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలి



తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో వారివారి గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రావేఫ్ విద్యార్థులు అన్నారు. సోమవారం మండలంలోని ఐతోల్‌లో విద్యార్థినులు గ్రామీణ నిర్దేశనాత్మక తులనం కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామీణ ప్రజలకు ఏ పంట వేస్తే అధిక లాభాలు సాధించవచ్చో తెలుసుకోవాలన్నారు. వ్యవసాయంలో వచ్చే చీడపీడల నివారణ, గ్రామానికి సంబంధించిన నీటి వనరులు, నెలకొన్న సమస్యలు, వివిధ విషయాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రావేఫ్ విద్యార్థులు లావణ్య, పూజిత, శృతి, చందన, ప్రియాంక పాల్గొన్నారు.

బీసీ చెక్కుల పంపిణీ



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని జొన్నలబొగుడలో బీసీ కుల వృత్తులవారికి మంజూరైన రూ.లక్ష విలువ చేసే చెక్కులను సోమవారం సర్పంచ్ ఇందిరారవినాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు వెంకటస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

తెలకపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి కురుమూర్తిగౌడ్, విలియం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ఖోఖో ఎంపికలు నిర్వహించారు. పెద్దపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని సందు విజయలక్ష్మి సౌత్‌జోన్ ఖేలో ఇండియా సబ్ జూనియర్ క్రీడా పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళీమోహనాచార్యులు, బచ్చన్న, తదితరులు విద్యార్థినిని అభినందించారు.

ఆశావర్కర్ల నిరసన



నాగర్‌కర్నూల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్లు

నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం పాత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు సమ్మె సమ్మె నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, వరలక్ష్మి, సువర్ణ పాల్గొన్నారు.

లింగాల: మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్ల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ కార్మిక సంఘం జిల్లా నాయకులు శంకర్‌నాయక్ ప్రారంభించారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హరిత, బాలేశ్వరమ్మ, భాగ్యలక్ష్మి, స్వప్న, నిరంజనమ్మ, మంజుల, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో ఆశావర్కర్లు సమ్మె చేపట్టారు. ఆశావర్కర్ల యూనియన్ మండల గౌరవాధ్యక్షులు నర్సింహ్మ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, మహేశ్వరి, వెంకటమ్మ, ఇందిరమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు సోమవారం నిరవధిక దీక్ష చేపట్టారు. అంతకు ముందు అంబేడ్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా నాయకుడు బాలస్వామి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశావర్కర్స్ మండల అధ్యక్షురాలు విద్యారాణి, ప్రధాన కార్యదర్శి వలియా, ఉపాధ్యక్షురాలు రాములమ్మ, రాణి, శివలీల, సుజాత, రజిత, యశోద, సనా, సరిత, జ్యోతి తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆశావర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో స్వప్న, మమత, లక్ష్మమ్మ, యాదమ్మ, సుజాత, హరిబాయి, వెన్నెల, అంజమ్మ, బాలమణి, జయమ్మ, దేవమ్మ, రోజా, భారతి, అనిత, బిచ్చణి తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు నిరసన తెలిపారు.

కొల్లాపూర్: పట్టణంలో ఆశావర్కర్లు చేపట్టిన సమ్మెకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సంఘీభావం తెలిపారు.

బల్మూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్ల నిరవధిక సమ్మెను సీఐటీయూ మండల నాయకులు శంకర్ ప్రారంభించారు. ఆశావర్కర్ల యూనియన్ నాయకులు లక్ష్మి, జయమ్మ, రాధ, మంజుల, సైదమ్మ, విజయ, భారతి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని కాంప్లెక్స్ ఎదుట ఆశావర్కర్లు సమ్మె చేపట్టారు. ఆశావర్కర్ల యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడు గోపస్ లక్ష్మణ్ మద్దతు తెలిపారు. పుష్ప, స్వప్న, భారతి, కురువమ్మ, కళావతి, లక్ష్మమ్మ, చంద్రకళ, శ్రీలత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చారకొండలో



తెలకపల్లిలో..

యాదవుల ఆర్థిక సాధికారతే ధ్యేయం



ఒంగురోనిపల్లిలో గొర్రెలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

అమ్రాబాద్: యాదవులు ఆర్థిక సాధికారత సాధించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని ఒంగురోనిపల్లిలో రెండో విడత గొర్రెల పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామానికి 21 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. జిల్లా పశుసంవర్ధక అధికారి రమేష్, అనీల్, డిప్యూటీ తహసీల్దార్ రావూఫ్, నాయకులు పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని తుమ్మెన్‌పేటలో సోమవారం రూ.45 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, నూతనంగా నిర్మించిన రైతు వేదిక భవనం, రూ.15 లక్షలతో నిర్మించిన కల్వర్టు పనులను ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఎంపీపీ వేనేపల్లి అరుణ, జడ్పీటీసీ లక్ష్మి, వైస్ ఎంపీపీ నారాయణ, సర్పంచ్ తిరుపతిరావు, మాజీ ఎంపీపీ కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: అన్ని కుల సంఘాలకు ప్రాధాన్యమిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు సంఘాల నూతన భవన నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మనోహర్, మల్లేష్, తిర్పతయ్య, యాదయ్య, పర్వతాలు, ఖాజా, శేఖర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి



పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన

కందనూలు: ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బర్తన్ బ్యాంకును ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ యాదయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయంగా స్టీల్ కప్పులు, ప్లేట్లు, గ్లాసులు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్వేత, సేవా శంకర్, అర్పీలు, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 అభ్యర్థులను ఆదుకోవాలి

తెలకపల్లి: గ్రూప్ 1 అభ్యర్థులకు రూ.5 లక్షల నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ పనితీరుతో నిరుద్యోగుల జీవితాలు దుర్భరంగా మారాయని వివరించారు. గ్రూపు 1 పోటీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అయ్యిందని పేర్కొన్నారు.

నర్సరీల ఏర్పాటుకు స్థల పరిశీలన



మన్ననూర్: వటువర్లపల్లి, సార్లపల్లి, దోమలపెంట గ్రామాల్లో నర్సరీల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని సోమవారం ఎంపీడీఓ రామ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్ మండలంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రెండు, రెండు, ఎస్టీఎస్‌డీఎఫ్ పథకం కింద ఏడు కొత్త నర్సరీల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధ, శారద, ఉప సర్పంచ్ మహేష్, ఎంపీఓ వెంకటయ్య, మహేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోడేరు: మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన కోళ్ల రాములు అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వీరపాగ కిరణ్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

తెలకపల్లి: మండల కేంద్రానికి చెందిన చెందిన చిన్నారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులకు మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా సంస్థల చైర్మన్ హనుమంతురావు, ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, రాములు, మాకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం బదిలీ.. విద్యార్థుల కన్నీటి వీడ్కోలు

బిజినేపల్లి: మండలంలోని పాలెం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం భాస్కర్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జడ్పీ బాలికల పరిషత్ పాఠశాలక బదిలీ అయ్యారు. దీంతో సోమవారం పాలెం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పలువురు భావోద్వేగానికి గురై కన్నీటి వీడ్కోలు పలికారు. ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు వైద్య శిబిరం

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్లబావిలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యుడు జాన్సన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

కోడేరు: చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి, డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, వనపర్తి జిల్లా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు లాలుసింగ్‌లు అన్నారు. సోమవారం మండలంలోని రేకులపల్లి గ్రామ శివారులోని కేఎల్ఐ డీ–8 కాలువలో జమ్ము, పిచ్చి మొక్కలు తొలగించే పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పాన్‌గల్ మండలం కోఆప్షన్ సభ్యులు హలీం, మద్దిలేటి, రాజు, రమేష్, జనార్దన్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం



ప్రచారం చేస్తున్న వంశీచంద్‌రెడ్డి

వెల్దండ: కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాఘయపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలపై ఆయన ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటునట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు పర్వత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్‌యాదవ్, పుల్లయ్య, పాండునాయక్, రమేష్, మహేష్, చెన్నయ్య, అంజయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..

కల్వకుర్తి టౌన్: పట్టణంలో మహబూబ్‌నగర్ చౌరస్తాలో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం పనిచేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

గణేశుడికి పూజలు



కల్వకుర్తిలో..

కల్వకుర్తిరూరల్: పట్టణంలో నిర్వహించిన గణపతి పూజలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం, బోజిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని పలు గణేష్ మండపాల్లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు నాగరాజు, రమేష్‌ముదిరాజ్, ప్రకాష్, రమేష్‌గౌడ్, వెంకటేష్‌యాదవ్ తదితరులున్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని పలు కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మతస్యం, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాజశ్యామల యాగం



కొల్లాపూర్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం రాజ శ్యామల యాగం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు దంపతులు హాజరయ్యారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ యాగం నిర్వహించినట్లు సుధాకర్‌రావు వెల్లడించారు. ఈనెల 29 వతేదీ వరకు యాగం నిర్వహిస్తునట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులకు అన్నాదానం చేశారు.

ఘనంగా పండిత్ దీన్‌దయాల్ జయంతి



కొల్లాపూర్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పండిత్ దీన్‌దయాల్ జయంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాల్ చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేతూరి బుడ్డన్న, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, కడ్తాల కృష్ణ, సాయికృష్ణగౌడ్, భరత్‌చంద్ర, రామన్‌గౌడ్, కాశీపురం మహేష్ తదితరులున్నారు.

వ్యక్తికి దేహశుద్ధి

నాగర్‌కర్నూల్ క్రైం: మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి దేహశుద్ధి చేసిన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్లలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాములు అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు. గమనించిన స్థానికులు రాములుకు దేహశుద్ధి చేశారు. సంఘటనకు సంబంధించి ఎస్ఐ మహేందర్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

పట్టణ వాసికి డాక్టరేట్



చంద్రశేఖర్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి: పట్టణానికి చెందిన ఏ చంద్రశేఖర్‌రెడ్డి హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. ఓయూలో సోషియాలాజిలో ఇంటిగ్రేడ్ ఎంఏ పూర్తి చేశాడు. ప్రతిష్టాత్మకంగా యూజీఎస్‌యూజీసీజేఆర్ఎస్ జూనియర్ రీసెర్చ్ ఫెలోసిఫిలో పరీక్ష ఉత్తీర్ణత సాధించిన చంద్రశేఖర్‌రెడ్డికి డాక్టరేట్ అందజేశారు. సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీలు రేణుక, నాగరాజు, శిరీష, శివశంకర్‌లు చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు.

చెత్త తొలగింపు

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతాహి సేవలో భాగంగా సోమవారం కళాశాల ఆవరణలో విద్యార్థులు చెత్తా, చెదారం తొలగించారు. ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కురుమయ్య ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కొల్లాపూర్ రూరల్: సర్వీసును క్రమబద్ధీకరించాలని పశువర్ధక శాఖలో 30 సంవత్సరాలుగా కాంట్రాక్టు అటెండర్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఉప్పరి పోతులపల్లి వెంకటస్వామి స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్ల సమ్మె



జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు చేసట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. తెలకపల్లి మండలంలోని అనంతసాగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహాం సరఫరా చేస్తున్న అధికారులను అడ్డుకున్నారు. బల్మూరులో సమస్యలు పరిష్కరించకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తామని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ హెచ్చరించారు. కోడేరులో మానవహారం నిర్వహించారు. కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సంఘీభావం తెలిపారు. పెంట్లవెల్లి, వెల్దండలో సమ్మెలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

–సాక్షి, నెట్‌వర్క్

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అమ్రాబాద్: రోడ్డు నియమ, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని పదర ఎస్ఐ తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం పదర మద్దిమడుగు రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్‌లు లేకుండా వాహనాలు నడుపొద్దన్నారు.

ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలి



కల్వకుర్తి టౌన్: ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో కల్వకుర్తి సీఐ ఆంజనేయులుతో కలిసి హాజరై మాట్లాడారు. వినాయక నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ రెండు పండుగలు ఒకేసారి రావటంతో పట్టణంలో గట్టి బందోబస్తును చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, రాజు, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్ శాఖల సిబ్బంది, హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

కూరగాయల విత్తనాల పంపిణీ



బల్మూర్: మండలంలోని అంబగిరి, బల్మూర్ గ్రామాల్లోని చెంచు కుటుంబాలకు కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10 రకాల కూరగాయల విత్తనాలను సర్పంచల్ శివశంకర్ సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ పెద్దులు, శివయ్య, చెంచులు పాల్గొన్నారు.

అమ్రాబాద్: కోనేరు సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పునుంతల(బీకే), తిర్మలాపూర్(బీకే) గ్రామాల చెంచు కుటుంబాలకు పదిరకాల కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. గురువయ్య, పెద్దులు, సురేష్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పండ్ల తోటల పెంపకం లాభదాయకం

లింగాల: పండ్ల తోటల పెంపకం ఎంతో లాభదాయకమని ఏఓ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉద్యానవన శాఖ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వ ఇస్తున్న ప్రోత్సాహం, రాయితీ గురించి రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ 5 ఎకరాల లోపు పొలం ఉండి జాబ్ కార్డు కలిగిన ఉన్న సన్న, చిన్నకారు రైతులు ఇందుకు అర్హులని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీతో డ్రిప్ ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సురేంద్రరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

హద్దులు యథావిధిగా ఏర్పాటు చేయాలి

కొల్లాపూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ సభ కోసం పట్టణం సమీపంలోని బొంగరాల మిట్ట ప్రాంతంలో తొలగించిన ప్లాట్ల రాళ్లను యాథాస్థానంలో పాతిపెట్టాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు పోతుగంటి బాలకృష్ణుడు కోరారు. సోమవారం తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కట్టా సత్యనారాయణగౌడ్, నాయకులు సాలాకర్ వర్మ, కాటం శివశంకర్, బి.దాసు తదితరులున్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్రంలో మెగా డీఎస్సీని నిర్వహించాలని సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజు మాట్లాడారు. అసమర్థ బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. తక్షణమే 13086 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కుమార్, శ్రీనివాస్‌యాదవ్, నాగార్జున, వెంకటేష్‌నాయుడు, మహిళా కన్వీనర్ సృజన, నాయకులు మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు



తాడూరు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఎదుట ఆయా పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న హాజరయ్యారు. కార్మికులు రాజేశ్వరి, తిరుపతమ్మ, రాములమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత..

తెలకపల్లి: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న కార్మికుల సమ్మె ఈ నెల 28వ తేదీ నుంచి చేపడుతున్నట్లు సోమవారం తహసీల్దార్ మురళీమోహన్‌కు కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఎం విజయ్‌గౌడ్, గోపస్ లక్ష్మణ్, సరోజినమ్మ, జయమ్మ, యాదమ్మ, కృష్ణమ్మ, పార్వతమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి

లింగాల: మండలంలోని అంబట్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ఏదుల రాములమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె మృతిపై డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ, ఎంపీపీ లింగమ్మ, సర్పంచ్ రవిశంకర్, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

సారా పట్టివేత

అచ్చంపేట రూరల్: అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను అచ్చంపేట ఎక్సైజ్ పోలీసులు సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. మండలంలోని పల్కపల్లిలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఉప్పునుంతల మండలం దేవదారికుంటకు చెందిన రామావత్ రెడ్యా బైక్‌పై 24 లీటర్ల నాటుసారాతో పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు బాలరాజు, సతీష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి అధికారులు సమయపాలను లేకుండా ఒక్కొక్కరు హాజరయ్యారు. ఉదయం 11 గంటల వరకు ఏ ఒక్క అధికారి కూడా హాజరుకాలేదు. కార్యాలయంలో ఖాళీగా కుర్చీలు దర్శనమిచ్చాయి. 11గంటల తర్వాత ఇద్దరు అధికారులు తప్ప ప్రజావాణికి మిగతా శాఖ అధికారులు గైర్హజరయ్యారు.

ఫిర్యాదులు నిల్

చారకొండ: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి ఒక్క ఫిర్యాదు అందలేదు. అధికారులు సకాలంలో హాజరైన ఫిర్యాదుల కోసం ఎదురుచూశారు. అనంతరం తహసీల్దార్ ప్రమీల మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు, ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య, పశు వైద్య, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.